క్లుప్తంగా

చెరువులో చేప పిల్లల విడుదల



బాల్కొండ: ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామ ఊర చెరువులో చేప పిల్లలను ఎంపీటీసీ మోహన్‌రెడ్డి శనివారం విడుదల చేశారు. ప్రభుత్వం 36,520 చేప పిల్లలను ఉచితంగా సరఫరా చేసిందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి గంగాధర్, మత్స్యకారులు పాల్గొన్నారు.

పెట్టుబడి సాయం పెంచుతాం



భీమ్‌గల్ : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెట్టుబడి సాయాన్ని రూ.15వేలకు పెంచుతామని, భూమిలేని ఉపాధి కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు అందజేస్తామని కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్‌కుమార్ అన్నారు. మండలంలోని పల్లికొండలో 'పల్లె పల్లెకు గుండె గుండెకు కాంగ్రెస్' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముత్యాల సునీల్‌కుమార్ ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ హామీలను వివరించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు



మాక్లూర్: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు మాక్లూర్ సర్పంచ్ బి.అశోక్‌రావు శనివారం బహుమతులను అందజేశారు. వారంరోజులపాటు పరిశుభ్రత, తడి, పొడిచెత్త వేరుచేయడంపై ఇంటింటికీ అవగాహన కల్పించడంతోపాటు వివిధ పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ, కోకా హైమద్, ఉపసర్పంచ్ అనిత పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కేడెట్ల ఎంపిక

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులను శనివారం ఎన్‌సీసీకి ఎంపిక చేశారు. నిజామాబాద్ 12వ తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్ కమాండర్ కల్నల్ ఆర్ ఎస్ రాథోడ్ ఆదేశాల మేరకు ఫిజికల్ టెస్టు, రాత పరీక్షల ద్వారా 18 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎన్‌సీసీ అధికారులు రామేశ్వర్, మణిదీప్‌సింగ్ పాల్గొన్నారు.

చిరుధాన్యాల్లో పోషకవిలువలు

ఆర్మూర్‌టౌన్: చిరుధాన్యలలో అనేక పోషక విలువలు ఉంటాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత అన్నారు. పట్టణంలోని రాంనగర్‌లో ఉన్న సీఆర్‌సీ భవన్‌లో మెప్మా ఆధ్వర్యంలో శనివారం మహిళ అభివృద్ధి, శిశుసంక్షేమశాఖ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ గంగామోహన్‌చక్రు. ఏసీడీపీవో జ్యోతి, అర్బన్ హెల్త్‌సూపర్‌వైజర్ చంద్రశేఖర్, మెప్మా టీఎంసీ ఉదయ్‌శ్రీ, టీఎల్‌ఎఫ్ అధ్యక్షురాలు నీలిమ, సీవోలు రాజలింగం, సంతోష్, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

బోధన్: బకాయి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఎన్డీఎస్‌ఎల్ ఫ్యాక్టరీ ప్రధానగేటు ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 50వ రోజుకు చేరాయి. శివసేన, భారతీయ విద్యార్థి సేన పట్టణ ప్రతినిధులు దీక్షా శిబిరాన్ని సందర్శించి కార్మికులకు మద్దతు తెలిపారు.

హామీని నెరవేర్చాలి

ఎడపల్లి(బోధన్): సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన ఉచిత ఎరువుల హామీని నెరవేర్చాలని బీజేపీ నాయకుడు యెండల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఎడపల్లి మండలం జానకంపేట్ సింగిల్‌విండో ఎరువుల విక్రయకేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఎరువుల విక్రయకేంద్రం నుంచి ఎరువుల బస్తాను భుజంపై మోసుకెళ్లి స్థానికంగా రైతుకు అందజేశారు. కేంద్రం రైతులకు ఇస్తున్న సబ్సిడీని రైతులకు తెలియజేయాలని ఎరువుల విక్రయకేంద్రాన్ని సందర్శించినట్లు తెలిపారు. ఆయనవెంట సర్పంచ్ సాయిలు, నాయకులు న్యావనంది గోపాల్, ఉప్పు సురేశ్, రవి, రైతులున్నారు.

వేలకోట్లు ఎక్కడ ఖర్చు చేశారు?

బోధన్‌టౌన్ (బోధన్): బోధన్ అభివృద్ధికి రూ.వేల కోట్లు ఖర్చు చేశానని చెబుతున్న ఎమ్మెల్యే షకీల్ వాటిని ఎక్కడ ఖర్చు చేశారో ప్రజల ముందు తెలుపాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని 33వార్డు బూత్ నెంబర్ 78, 79 లో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డి మోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సుధాకర్‌చారి, పట్టణ అధ్యక్షుడు కొలిపాక బాలరాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వినోద్, ప్రధానకార్యదర్శి వాసు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

పల్లెల్లో అసాధారణ అభివృద్ధి

● మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



వేల్పూర్‌లో కుల సంఘాల సభ్యులకు నిధుల మంజూరు పత్రాలను అందజేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్: సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ పల్లెల్లో అసాధారణ అభివృద్ధి సాధ్యమైందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. వేల్పూర్ మండలం అంక్సాపూర్, పడగల్ గ్రామాల్లో శనివారం ఆయన రూ.17 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ.. అంక్సాపూర్, పడగల్ గ్రామాలను చూస్తుంటే మనసుకు ఎంతో ఆనందం కలుగుతోందన్నారు. అంక్సాపూర్ తన మేనమామ గ్రామమని, తాను చిన్నప్పుడు ఇక్కడ తిరిగిన మట్టిరోడ్డు ఎమ్మెల్యే అయ్యాక తారురోడ్డు అయ్యిందని, ఇప్పుడు డబుల్‌రోడ్డుగా మారిందన్నారు. ఇంతకు మించిన ఆత్మసంతృప్తి ఉండదన్నారు. ఒక్క అంక్సాపూర్‌లోనే రూ.39 కోట్ల అభివృద్ధి చేశామని, 750 మందికి పింఛన్లు ఇస్తున్నామన్నారు. అభివృద్ధి, పాడి పంటలు, కుల వృత్తులకు చేయూతతో గ్రామాలు సంబురంగా మారాయన్నారు. రూ. 36 వేల కోట్ల రైతు రుణమాఫీ ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని, దేశంలో ఏ ముఖ్యమంత్రికి ఇంత సాహసం చేయలేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల కథ కూడా ఎంపీ అర్వింద్ బాండ్ పేపర్‌లాంటి ఉత్తిమాటేనని ఎద్దేవా చేశారు. ఓట్ల కోసం మాయమాటలు చెప్పే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, గోసపడ్డ జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్‌కు అండగా నిలువాలన్నారు. మంత్రికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఆయన సంతమల్లన్నగుట్టపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కోటపాటి నర్సింహానాయుడు, ఎంపీపీ బీమజమున, జడ్పీటీసీ అల్ల కొండ భారతి, ఆర్డీవో వినోద్‌కుమార్, స్థానిక స ర్పంచ్ ఎడ్ల రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ రవి, బీఆర్‌ఎస్ నాయకులు మిట్టపల్లి మహిపాల్, రేగుల్ల రాములు, దేగాం రాములు, దేవన్న, వైస్ ఎంపీపీ సురేశ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కుల సంఘాలకు నిధుల మంజూరు

భీమ్‌గల్ మండలంలోని పలు గ్రామాల్లో కుల సంఘాల భవన నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు నిధుల మంజూరుపత్రాలను కులసంఘాల సభ్యులకు మంత్రి శనివారం వేల్పూర్‌లో అందజేశారు. భీమ్‌గల్ మండలంలో 14 కుల సంఘాలకు రూ.65 లక్షలు మంజూరైనట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకుస్థాపనలు

అంక్సాపూర్, పడగల్ గ్రామాల్లో రూ. 17 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.2.20 కోట్లతో సంతమల్లన్న గిరిప్రదక్షిణ రోడ్డు, రూ.25 లక్షలతో సంతమల్లన్న దేవాలయం షెడ్, రూ.8.10 కోట్లతో అంక్సాపూర్ నుంచి వేల్పూర్ వరకు డబుల్ రోడ్డు, రూ.40 లక్షలతో సంతమల్లన్నరోడ్డు, రూ. 20 లక్షలతో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి, రూ.15 లక్షలతో పోచమ్మ ఆలయం, రూ.30 లక్షలతో చేపట్టనున్న హనుమాన్ ఆలయాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పడగల్ లో రూ. 1.74 కోట్లతో హైవే నుంచి గ్రామం వర కు తారు రోడ్డు రెన్యువల్ పనులకు, రూ.1.80 కోట్లతో వంతెనల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుజాత

రుద్రూర్: మహిళ సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎంపీపీ అక్కపల్లి సుజాతానాగేందర్ అన్నారు. మండల కేంద్రంలో మహిళాసమాఖ్య వార్షిక మహాసభను సమాఖ్య అధ్యక్షురాలు సవిత అధ్యక్షతన శనివారం నిర్వహించారు. గతేడాది నిర్వహించిన కార్యకలాపాలకు సంబంధించిన ప్రగతి నివేదికను సమర్పించారు. పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. గ్రామ సమాఖ్యలను బలోపేతం చేయాలని, ప్రతి సభ్యురాలికి అవసరమైన సహకారాన్ని అందిచాలని ఎంపీపీ సూచించారు. ఐకేపీ ఏపీఎం భాస్కర్, సీసీలు, సీఏలు, ఆయా గ్రామాల మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

కోటగిరి మండల కేంద్రంలో..

కోటగిరి ఐకేపీ కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య సమావేశాన్ని అధ్యక్షురాలు సుజాత అధ్యక్షతన నిర్వహించారు. గ్రామసమాఖ్యల వార్షిక ఆదాయ, వ్యయాలను చర్చించారు. మండల మహిళా సమాఖ్య నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా రజిని, కార్యదర్శిగా అనురాధ, కోశాధికారిగా భాగ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం బస్వంత్‌రావ్, స్త్రీనిధి మేనేజర్ సుభాష్, సీసీలు, సీఏలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

గురుకుల విద్యార్థినుల క్షేత్ర పర్యటన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థినులు ఖానాపూర్‌లోని సేవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించారు. మురుగు నీటిని శుద్ధిచేసి వ్యవసాయరంగానికి వినియోగించే ప్రక్రియను తెలుసుకున్నారు. అనంతరం అలీ సాగర్, ఖిల్లా రామాలయాన్ని సందర్శించారు. ప్రిన్సిపాల్ ధనవేణి, అధ్యాపకులు, సుజాత, బాలమణి, శైలజ తదితరులున్నారు.

'లిల్లిపుట్'లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని మామిడిపల్లిలో ఉన్న లిల్లిపుట్ స్కూల్‌లో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించారు. గ్రాండ్ పేరెంట్స్ తమ మనుమలు, మనవరాళ్లకు నీతికథలు బోధిస్తూ ఉన్నతంగా తీర్చిదిద్దాలని కరస్పాండెంట్ రామకృష్ణ అన్నారు. ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

బాల్కొండ: ముప్కాల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 29 మందికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థికసాయం మంజూరుకాగా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ శనివారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఉమాశంకర్, కో ఆప్షన్ సభ్యుడు మునీరొద్దీన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

బాల్కొండ: మండలంలోని కిసానగర్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన పాండురంగ బుక్ డిపో వారు అందించిన నోట్ పుస్తకాలను ఉప సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ శనివారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం రఘు, మాజీ ఎంపీపీ మానేటి నాగాభూషణం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

27న విగ్రహావిష్కరణ

బాల్కొండ: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని పద్మశాలీ సంఘం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు నర్సయ్య పిలుపునిచ్చారు. విగ్రహావిష్కరణకు తన వంతుగా శనివారం రూ.10 వేలు అందజేశారు. సంఘం అధ్యక్షుడు గోపాల్, జ్ఞానేశ్వర్, కార్యదర్శి దయానంద్, సభ్యులు పాల్గొన్నారు.

'స్వచ్ఛతాహీ సేవ'

బాల్కొండ/రెంజల్: బాల్కొండ, రెంజల్ మండల కేంద్రాల్లో శనివారం 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలవిద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. తడి, పొడి చెత్తను వేరుచేయాలన్నారు. సర్పంచులు బూస సునీత, మార్ల రమేశ్‌కుమార్, బాల్కొండ ఉప సర్పంచ్ వాహబ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్రకులాల మహిళాబిల్లును రద్దు చేయాలి

ఆర్మూర్‌టౌన్/మక్లూర్: పార్లమెంట్‌లో ఆమోదించిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లు అగ్రకుల మహిళా రిజర్వేషన్ బిల్లు అని, దానిని వెంటనే రద్దు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రేమ్, ఆర్మూర్ మండల ప్రధాన కార్యదర్శి రమేశ్ అన్నారు. బిల్లు అగ్రవర్ణ మహిళలకు లబ్ధిచేకూర్చే విధంగా ఉందని నిరసన వ్యక్తం చేస్తూ ఆర్మూర్ పట్టణంతోపాటు మాక్లూర్‌మండల కేంద్రంలో దిష్టిబొమ్మలను దహనం చేశారు.

హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవీపేట: మండలంలోని కోస్లీ గ్రామానికి చెందిన హోంగార్డు లింగం అనారోగ్యంతో మృతిచెందగా, బాధితకుటుంబానికి ఎస్సై యాదగిరిగౌడ్ శనివారం ఆర్థికసాయం అందజేశారు. మృతుడి భార్య ఉమకు రూ.10వేలు అందజేశారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

నవీపేట: ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సంగెం శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో పుష్కలంగా రుణాలు మంజూరు చేస్తున్నారన్నారు. ఐకేపీ ఏపీఎం భూమేశ్వర్‌గౌడ్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మండల మహిళా సమాఖ్య కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ఉషారాణి, కార్యదర్శిగా నాగమణి, ఉపాధ్యక్షురాలిగా రేఖ, కోశాధికారిగా వినోద ఎంపికయ్యారు.

జీవన భృతి అందించాలి

బాల్కొండ: బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా వెంటనే రూ.4వేల జీవనభృతి అందించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ముత్తెన్న డిమాండ్ చేశారు. శనివారం బాల్కొండ మండల కేంద్రంలో బీడీకార్మికుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఐఎఫ్‌టీయూ నాయకుడు నజీర్, బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

26న ఉచిత మెగా వైద్యశిబిరం

వర్ని : మండల కేంద్రంలో ఈనెల 26వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మాదాల చారిటబుల్ ట్రస్టు మేనేజర్ ఠాగూర్ శనివారం తెలిపారు. వర్ని లయన్స్‌క్లబ్, హెల్తీ స్కాలర్స్ ఫౌండేషన్, మాదాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

కమ్యూనిటీహాల్ నిర్మాణానికి భూమి పూజ

వర్ని; మండలంలోని కోటయ్య క్యాంపులో రూ.10లక్షలతో చేపట్టనున్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులకు వర్ని మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు వెలగపూడి గోపాల్ శనివారం భూమి పూజ చేశారు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కృషితో భవన నిర్మాణానికి స్థలంతోపాటు రూ.10లక్షలు మంజూరైనట్లు తెలిపారు. మండల ఉపాధ్యక్షులు బాలరాజు, కో ఆప్షన్ సభ్యుడు కరీం, సర్పంచు రాజు, ఉప సర్పంచ్ కృష్ణ, చందూర్ మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అంబర్ సింగ్, చందర్ పాల్గొన్నారు.

మోస్రాలో 'మేరీ మాటీ మేరా దేశ్'

వర్ని (మోస్రా) : మోస్రా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 'మేరీ మాటీ మేరా దేశ్' కార్యక్రమంలో భాగంగా శనివారం మట్టిని సేకరించారు. రామాలయంలో కలశానికి పూజ నిర్వహించి గుడి ప్రాంతాల్లో మట్టిని కలశంలో వేసి గ్రామంలో ప్రతి ఇంటి నుంచి మట్టిని సేకరించారు. సేకరించిన మట్టిని ఢిల్లీకి పంపిస్తామని నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ సుమలతారామ్‌రెడ్డి, ఉపసర్పంచ్ సుదర్శన్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్, భూపాల్‌రెడ్డి, రాజారెడ్డి, కొమ్మిరి సాయిలు, హన్మాండ్లు, శ్రీహరి, సుధాకర్ గణేశ్ పాల్గొన్నారు.

బీసీలకు టికెట్లు కేటాయించండి



ఆర్మూర్: బీసీ డిక్లరేషన్‌ను అనుసరించి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో రెండు టికెట్లను బీసీలకు కేటాయించాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని సర్పంచుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు గోర్తె రాజేందర్ కోరారు. ఢిల్లీలోని ఆయన నివాసంలో రేవంత్‌రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్మూర్ నియోజకవర్గంలో మున్నూరుకాపులు అధిక సంఖ్యలో ఉన్నారని, అదే సామాజిక వర్గానికి చెందిన తనకు అవకాశం ఇవ్వాలని కోరారు.

కిచెన్ షెడ్డు ప్రారంభం

ఎడపల్లి(బోధన్): ఎడపల్లి బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో నిర్మించిన కిచెన్‌షెడ్డును 'ఐ లవ్ మై విలేజ్' ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగేంద్ర శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో తనవంతుగా మరింత సహాయసహకారాలు అందిస్తానన్నారు. రాష్ట్రంలోని గురుకులాలను తాను సందర్శించానని, విద్యార్థులు ఇంగ్లిష్‌పై పట్టుసాధించాలనే ఉద్దేశంతో అమెరికా నుంచి నేరుగా డిజిటల్ క్లాస్‌లు బోధింపజేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృష/ చేస్తానన్నారు. కార్యక్రమంలో సురభి చైతన్య, సుహాసినిరెడ్డి, సమన్వయకర్త ప్రభావతి, రాణి, కాంతమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీసీసెల్ మండల అధ్యక్షుడిగా రాజేందర్



నందిపేట్(ఆర్మూర్): కాంగ్రెస్ నందిపేట మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా వెల్మల్ గ్రామానికి చెందిన గొజ్జూర్ రాజేందర్, కిసాన్ సెల్‌అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన దమ్మాయి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయా విభాగాల జిల్లా అధ్యక్షులు రాజనరేందర్‌గౌడ్, ముప్ప గంగారెడ్డి వారికి శనివారం నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, నాయకులు పాల్గొన్నారు.


ఓబీసీ జిల్లా ప్రధానకార్యదర్శిగా ప్రవీణ్

మాక్లూర్: కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా డీకంపల్లికి చెందిన పడమటి ప్రవీణ్ నియమితులయ్యారు. వచ్చే ఆయనకు జిల్లా అధ్యక్షుడు రాజానరేందర్‌గౌడ్ నియామకపత్రాన్ని అందజేశారు. మంద మహిపాల్, నీలగిరి శ్రీనివాస్, శశికుమార్, మహేశ్, శివకుమార్, శ్రీను పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

బోధన్/కోటగిరి(రుద్రూర్) : తమ డిమాండ్లను నెరవేర్చాలన కోరుతూ మధ్యాహ్న భోజనకార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతున్నది. కోటగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి మధ్యాహ్న భోజన కార్మికులు వినతి పత్రం అందజేశారు. బోధన్‌లో ఆర్డీవో ఆఫీస్ ఎదుట బైటాయించారు. వారికి ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్‌లో రాయల్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామపంచాయతీ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఎస్‌ఐ రాజశేఖర్, సర్పంచ్ అశోక్ ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు గంగారెడ్డి, బైకాని మహేశ్, బందెల రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం



తీర్మాన ప్రతిని అందజేస్తున్న ఇత్వార్‌పేట్ మైనార్టీలు

బాల్కొండ/పెర్కిట్(ఆర్మూర్) : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నవేళ బాల్కొండ మండలం ఇత్వార్‌పేట్ గ్రామానికి చెందిన మైనార్టీలు మంత్రి ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా తీర్మానం చేశారు. తీర్మాన ప్రతిని పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌కు అందజేశారు. సర్పంచ్ సాయమ్మ, ఉప సర్పంచ్ చిన్న రాజన్న, లింగన్న, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జీవన్‌రెడ్డికి మద్దతుగా ఫ్లెక్సీ..

ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికే తమ మద్దతు అని ఆలూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకుడు అగ్గు క్రాంతి తన ఇంటిపై ఫ్లెక్సీ ఏర్పాటు చేశాడు. ఇతర పార్టీల నాయకులు తమ ఇంటికి ప్రచారానికి రావొద్దని ఫ్లెక్సీలో పేర్కొన్నాడు.

పట్టణాభివృద్ధికి రూ. 20 కోట్లు మంజూరు



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీంద్రయాదవ్

బోధన్: బోధన్ పట్టణ అభివృద్ధి ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ చొరవతో సీఎం కేసీఆర్ రూ.20 కోట్లు మంజూరు చేశారని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీంద్రయాదవ్ తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ శాఖ టీయూఎఫ్‌ఐడీసీ నుంచి నిధులు మంజూరు చేసిందన్నారు. వార్డుల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే షకీల్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం, కౌన్సిలర్లు దూప్‌సింగ్, అబ్దుల్లా, జావిద్, నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న అంబేద్కర్ సంఘం జాతీయ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: తమ డిమాండ్ల సాధనకోసం అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 13వ రోజుకు చేరింది. బాల్కొండ మండలకేంద్రంలో అంగన్‌వాడీలు ఆకులు తిని వినూత్నంగా నిరసన తెలిపారు. కమ్మర్‌పల్లిలో దీక్షాశిబిరాన్ని అఖిల భారత అంబేద్కర్‌యువజన సంఘం జాతీయ నాయకుడు మూల్‌నివాసి మాలాజీ సందర్శించి సంఘీభావం తెలిపారు. మోస్రాలో మంత్రి సత్యవతి రాథోడ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

హెల్మెట్లు అందజేత



వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ, వాడి, జాన్కంపేట్ గ్రామాలకు చెందిన సుమారు 200 మంది యువకులకు రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అందజేసిన హెల్మెట్లను స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు శనివారం పంపిణీ చేశారు. మంత్రి సొంత నిధులతో ఇటీవల బాల్కొండ నియోజకవర్గ యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించిన విషయం తెలిసిందే. యువకులు రోడ్డు ప్రమాదాలబారిన పడకుండా హెల్మెట్లు పంపిణీ చేస్తున్నట్లు బీఆర్‌ఎస్‌నాయకులు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు ఏనుగు గంగారెడ్డి, సొడ రమేశ్, గోపు మహేశ్ పాల్గొన్నారు.

రాంమందిర్ ధర్మకర్తల మండలి ప్రమాణం



ధర్మకర్తల మండలి సభ్యులు

రెంజల్: మండలంలోని తాడ్‌బిలోలి పెద్దరాంమందిరం ధర్మకర్తల మండలి సభ్యులు శనివారం ప్రమాణస్వీకారం చేశారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కమల నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణం చేయించారు. రాంమందిరం చైర్మన్‌గా పెద్దోళ్ల సుధాకర్‌రావు, సభ్యులుగా బూరం రాజు, ధర్మల్ సాయిలు, ధర్మన్న, హన్మవ్వను కమిటీ సభ్యులుగా ఎమ్మెల్యే ఎంపిక చేసి దేవాదాయశాఖకు ప్రతిపాదనలు పంపారు. చైర్మన్ సుధాకర్ రావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ మౌలానా, మాజీ వింటో చైర్మన్ హన్మంత్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు లింగారెడ్డి, లింగాల అబ్బన్న, మల్ల సాయిలు, మధు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు





పూజలు చేస్తున్న ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత.., రెంజల్‌లో..

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా వైభవం కొనసాగుతున్నాయి. గణేశ్‌మండపాల్లో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయాచోట్ల అన్నదానం చేశారు. పలుచోట్ల ప్రజాప్రతినిధులు అన్నదానం కోసం బియ్యం బస్తాలను అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్

అష్టముఖి కోనేరులో భక్తుల పుణ్యస్నానాలు



ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న అష్టముఖి కోనేరులో భక్తులు శనివారం పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం అష్టమి రావడంతో భక్తుఉలు తరలివచ్చారు. 'ఓం నమో నారాయణ' మంత్రాన్ని జపిస్తూ కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహ/ంచారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	అష్ట దిగ్బంధనం - 1.00 ; ఖుషి - 3.55 సప్త సాగరాలు దాటి - 7.20 7/జీ బృందావన కాలనీ - 10.25
స్క్రీన్-2 –	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -10.00, 1.10, 4.20, 7.30, 10.40
స్క్రీన్-3 –	7/జీ బృందావన కాలనీ - 01.10 మట్టి కథ - 4.40 ; టీటర్ - 10.00 మార్క్ ఆంథోని - 6.50
స్క్రీన్-4 –	జవాన్ (తెలుగు)- 11.00, 2.35, జవాన్ (హిందీ)- 6.10, 9.45